31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
శనివారం 11 జులై 2026 పేజీలు : 8

# శారీరక దృఢత్వానికి క్రీడలే మార్గం

- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్
- ఘనంగా జగిత్యాల జిల్లా పోలీసు వార్షిక క్రీడలు ప్రారంభం




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 10:** శారీరక దృఢత్వానికి క్రీడలే మార్గమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ వార్షిక జిల్లా పోలీసు క్రీడలు శుక్రవారం స్థానిక పోలీస్ హెడ్క్వార్టర్స్ పరేడ్ మైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు కొనసాగే ఈ క్రీడోత్సవాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ -2లో




# మారని మున్సిపల్ తీరు

- -ఉద్యోగులపై పట్టు కోల్పోతున్న అధికారులు
- -ఏళ్ల తరబడి అవినీతి...అక్రమాలు కేసులు.. జైల్ల పాలు...
- -ఆగని అక్రమాలు- కమిషనర్‌కు తెలియకుండానే బయటికి రికార్డులు...
- స్వంతశాఖను కట్టడి చేయక...ఇతర శాఖలపై ఒత్తిడి..విజిలెన్స్ నివేదికలపై చర్యలు శూన్యం..

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 10:** హైదరాబాద్ రాష్ట్రంలో ఉన్న కాలంలోనే 1952లో మున్సిపాలిటీగా రూపాతరం చెందిన జగిత్యాల మున్సిపాలిటీ ప్రారంభంలో తక్కువ శ్రేణిలో ఉన్న మున్సిపాలిటీ నుండి జనాభా పెరుగుదల, ఆదాయ వనరుల పెరుగుదలకు అనుగుణంగా క్రమంగా గ్రేడ్- 2, గ్రేడ్-1 మున్సిపాలిటీగా రూపాంతరం చెంది, తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ప్రధాన మున్సిపల్ కౌన్సిల్గా మారిన గత దశాబ్ద కాలం నుండి అవినీతి, అక్రమాలలో పేరుకుపోయిందని విమర్శలున్నాయి. 2016 పునర్వవస్థీకరణ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి వరకు కరీంనగర్ జిల్లాలో ఒక రెవెన్యూ డివిజన్ గా ఉన్న జగిత్యాల 2016 అక్టోబర్11న కొత్త జిల్లాగా అవతరించిన తర్వాత జిల్లా కేంద్రంలోని ప్రధాన మున్సిపాలిటీగా జగిత్యాల మున్సిపల్ పరిధి మరింత విస్తరించి మౌళిక సదుపాయాల కల్పన, రోడ్ల విస్తరణ, తాగునీటి సరఫరా వంటి అభివృద్ధి పనులు వేగవంతమై, సుమారు 1.5లక్షలకు పైగా జనాభాతో 48 వార్డులు ఉన్న పెద్ద మున్సిపాలిటీగా ఆవర్భవించింది. అప్పటి నుండి మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం, అధికారుల -2లో



## గ్రామ సమగ్ర అభివృద్ధి
# ప్రణాళిక సిద్ధం చేయాలి

- ఆర్థిక సంఘం నిధులు, వీబీజీ రాంజీని సద్వినియోగం చేసుకోవాలి
- తాగునీటి సరఫరా, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పక్కాగా వసూలు చేయాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్




**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, జూలై 10 :** జిల్లాలోని ప్రతి గ్రామ సమగ్ర అభి వృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై ఇల్లంత కుంట, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, తంగళ్ల పల్లి, వీర్నపల్లి, ముస్తాబాద్ మండ లాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల కు రాజన్న సిరిసిల్ల జిల్లా -2లో

# దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

- నషా ముక్త్ భారత్ అభియాన్ విజయవంతం కావాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్




**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 10 :** మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే దేశ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మిషన్ పరివర్తన్ పవర్మిస్ ప్రోగ్రాం అని డ్రగ్ అబ్యూస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ వికసిత్ భారత్ కి పహచాన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత ఆరోగ్యవంతంగా, బాధ్యతాయుతంగా ఎదిగితేనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారమవుతుందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే మహమ్మారిగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్కు దూరంగా ఉండి క్రీడలు, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై యువత దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనిస్తూ వారితో స్నేహపూర్వకంగా మెలగాలని కోరారు. పాఠశాలలు, -2లో

## రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్, జోనల్ స్థాయి డ్యూటీ మీట్‌లో జిల్లా పోలీసుల ఉత్తమ ప్రతిభ

### -క్రీడాకారులను,పోలీస్ అధికారులను , సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జులై 10 :** రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్, జోనల్ స్థాయి డ్యూటీ మీట్‌లో జిల్లా పోలీసుల ఉత్తమ ప్రతిభ.క్రీడాకారులను, పోలీస్ అధికారులను , సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.మల్కాజిగిరి కమిషనరేట్ వేదికగా జులై 07 నుండి 09 తేదీ వరకు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 5 వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 03 పతకాలు ( యోగ లో రిజర్వ్ కానిస్టేబుల్ దేవారాజ్ గోల్డ్ మెడల్, అర్మ్ రెజిలింగ్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ బ్రాంజ్ మెడల్, పవార్ లిఫ్టింగ్ లో ఆర్మ్డ్ కానిస్టేబుల్ సంతోష్ సిల్వర్) సాధించడం పట్ల జిల్లా ఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు.అదేవిధంగా కరీంనగర్ వేదిక జరిగిన జోనల్ స్థాయి డ్యూటీ మీట్ లో వివిధ క్యాటగిరీలలో ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ( సిరిసిల్ల రూరల్ సి.ఐ నాగేశ్వరరావు, బోయినపల్లి ఎస్.ఐ రమాకాంత్, వీర్నపల్లి ఎస్.ఐ లక్ష్మణ్, కానిస్టేబుళ్లు శేఖర్, హరీష్, కిరణ్ లను అభినందించారు. ఈసందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో విజేతలకు పతకాలు అందజేసి అధికారులను,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా ఉపసర్పంచ్ పుట్టినరోజు వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జులై 10 :** కమాన్‌పూర్ మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు నాగారం ఉపసర్పంచ్ వడ్నాల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తోటి ఉపసర్పంచులు రఫీ సోహెల్ ( కమాన్ పూర్), చొప్పరి శేఖర్ (పెంచికలపేట) కొత్తపల్లి సతీష్ (సిద్ధి పల్లె )ముత్యం శ్యాంసుందర్ గౌడ్(రొంపి కుంట) అరకటి సౌందర్య అంజి (గొల్లపల్లి )రాజ మహేందర్ (జూలపల్లి) తదితరులు హాజరై శాల్వాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్నాల శ్రీనివాస్ తోటి ఉపసర్పంచులకు ధన్యవాదాలు తెలిపారు.

## శారీరక దృఢత్వానికి క్రీడలే మార్గం

**మొదటి పేజీ తరువాయి...**క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు విధుల్లో ఉండే ఒత్తిడిని తగ్గించి స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎస్పీ తెలిపారు. నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి ఉల్లాసాన్ని కలిగించేందుకు ప్రతి సంవత్సరం ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పరేడ్ నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్పోర్ట్స్ జెండాను ఎగురవేసి, బెలూన్లను గాలిలోకి వదిలి క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులు నిష్పక్షపాతంగా, క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఉద్యోగుల మధ్య సఖ్యత, జట్టు భావన పెంపొందించడంలో ఇలాంటి క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అనంతరం ఎస్పీ స్వయంగా రన్నింగ్, వాలీబాల్, క్రికెట్‌లో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ రెండు రోజుల క్రీడల్లో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, క్యారమ్, చెస్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, సుధాకర్, కరుణాకర్, రాజ్‌కుమార్, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, సైదులు, వేణు, ఎస్ఐలు, జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సమగ్ర అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి...**కేంద్రం లోని పద్మనాయక కల్యాణ మండపంలో శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. నాలుగు రకాల చెత్త బుట్టలు ప్రదర్శనలో పెట్టారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ గ్రామ జనాభా, అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో కనీస వసతుల కల్పన, గ్రామంలో మురుగునీటి కాలువలు, ఇతర మౌలిక వసతులు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు నిబంధనల ప్రకారం వినియోగించాలని తెలిపారు. వీబీజీ రాంజీ కింద వివిధ పనులు చేసుకునే అవకాశం ఉందని, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎస్సీ కార్పొరేషన్ ఇతర ప్రభుత్వ శాఖలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల కింద గ్రామాభివృద్ధికి సంబంధించిన పథకాల వివరాలు తెలుసుకొని దానికి అనుగుణంగా తమ గ్రామంలో పనులు చేసుకోవాలని తెలిపారు. వీబీ జీ రాంజీ కింద ప్రతి వర్షం నీటి బొట్టు భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు, నీటి వనరుల సంరక్షణ, మొక్కల పెంపకం, ఇతర పనులు చేసుకోవచ్చని తెలిపారు.

# మారని మున్సిపల్ తీరు

**మొదటి పేజీ తరువాయి...**మధ్య వివాదాలు రావడం, అధికారుల, సిబ్బంది పనితీరుపై సర్వత్రా విమర్శలు రావడం ఆనవాయితీగా మారింది. గత పాలకవర్గంలో 12 మంది మున్సిపల్ కమిషనర్లు బదిలీ కావడం, గతంలో పని చేసిన మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారి అక్రమంగా కేటాయించిన వి.ఎల్.టి ఆరోపణలతో కేసులు నమోదై సుమారు 20 రోజుల పాటు జైలుకు వెళ్లడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. గత పదేళ్లుగా కొందరు మున్సిపల్ కు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది రెవెన్యూ విభాగంలో తమ గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తూ అక్రమంగా ఇంటి నంబర్లు కేటాయించుకోవడం, పెద్ద మొత్తంలో సంపాదించుకుంటున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఏకంగా ఎలాంటి హక్కులు లేని వారికి ఇంటి నంబర్లు కేటాయించడానికి ఒక ముఠాగా కొందరు ఉద్యోగులు, నాయకులు, దళారులు ఇప్పటికే ఖాళీస్థలాలకు ఇంటి నంబర్లు కేటాయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. గతంలో పని చేసి జైలు పాలైన కమిషనర్, ఆర్ ఓలు సృష్టించిన నకిలీ వి.ఎల్.టిలు సుమారు 200లుపైగా గుర్తించిన మున్సిపల్ అధికారులు సుమారు 300కు పైగా వివెల్లి నంబర్లకు ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయవద్దని ఏకంగా మున్సిపాలిటీ నుండి నిషేధిత జాబితాను రిజిస్ట్రేషన్ శాఖకు పంపడం జరిగింది.

**పాలకవర్గాలు, అధికారులు మారిన.. మారని తీరు...**

గత పాలకవర్గంలో అక్రమంగా కేటాయించిన వి.ఎల్.టి లు, అక్రమ మోటేషన్లు, అక్రమంగా కేటాయించిన ఇంటినంబర్లపై ఇంకా వివాదం కొనసాగుతున్న, కొందరు మాత్రం ఇప్పటికి అదే దందా కొనసాగిస్తున్నట్లు కొందరు ప్రజాప్రతినిధులు కూడా రియల్ ఏస్టేట్ రంగంలో ఉండడంతో తమకు అవసరమున్న సందర్భాల్లో అక్రమ పద్ధతిలోనే వివెల్లు, పిటిఐ నంబర్లు, ఇంటి నంబర్లను కేటాయించుకుంటున్నట్లు, గతంలో కమిషనర్, ఆర్వో, కొందరు జైలుకు వెళ్లిన ఇంకా ఉద్యోగులు, నాయకులు గత ఆరు నెలలుగా తిరిగి పాత పద్ధతిలోనే అక్రమ పనులు కొనసాగిస్తున్నట్లు తెల్సింది.

**డిజిటల్ 'కీ' పై అధికారులకు నమ్మకం లేదా..?**

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలను సిడిఎంఎ పరిధిలోకి తెచ్చి ఆస్తుల, యాజమానుల వివరాలను ఆన్లైన్ చేస్తూబోతున్న ఇంకా జగిత్యాల మున్సిపాలిటీ అధికారులు డిజిటల్ ఆన్లైన్ సర్టిఫికేట్లను నమ్మడానికి భయపడుతున్నట్లు తెలుస్తుంది. ఇటీవలే మున్సిపల్ పరిధిలోని ఆస్తుల క్రయ, విక్రయాలు, గిఫ్ట్ డీడ్లు, పార్టేషన్ డీడ్ల విషయంలో రిజిస్ట్రేషన్ శాఖ ఆన్లైన్ ద్వారా ఏలాంటి రిజిస్ట్రేషన్లు చేయవద్దని, క్రాస్ చేకింగ్ పేరుతో తిరిగి మ్యానువల్ ధృవీకరణ పత్రం రిజిస్ట్రేషన్ శాఖకు జారీ చేస్తుండటంతో ఈ విషయంలో పాత్రికేయులు కమిషనర్ ను ఆన్లైన్ ఉన్న ఆఫ్లైన్ సేవలేంటి అని ప్రశ్నిస్తే కొందరు తాత్కాలికంగా ఆన్లైన్ ఆస్తుల వివరాలు నమోదు చేస్తున్నారని పేర్కొనడం చూస్తే, మున్సిపల్లో ఏదైనా ఆస్తుల వివరాల నమోదు, మార్పులు, కొత్త ఇంటి నంబర్లు నమోదు చేయాలంటే సంబంధిత ఆర్వో ధృవీకరిస్తేనే, కమిషనర్ తన డిజిటల్ కీ తో ధృవీకరించిన తర్వాతే అది అమలులోకి లేదా ఆన్లైన్ అయ్యే అవకాశాలున్నాయి. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు డిజిటల్ కీ ఉపయోగించే వారిపై నిఘా పెట్టడం, రికార్డులను ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటే సరిపోయే అవకాశం ఉన్న, ఎక్కడ లేని నిబంధనలు అమలుపర్చడంతో మ్యానువల్ పద్ధతిలో మరింతా నకిలీ పత్రాలు సృష్టించే అవకాశాలు లేకపోవచ్చని పలువురు పేర్కొంటున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, ఏసిబి అధికారులు జరిపిన ఆకస్మిక దాడులు, విస్తృత తనిఖీలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు, పన్నుల అంచనాల్లో అక్రమాలు జరిగాయనే ఫిర్యాదుతో జరిగిన దాడుల్లో భవనాల కొలతల్లో, పన్నుల విధింపులో భారీ అక్రమాలు చొ టు చేసుకున్నట్లు, కమర్షియల్ కాంప్లెక్సులు, ప్రైవేట్ ఆస్పత్రులు, పెద్ద నివాస భవనాలను 8 బృందాలతో సుమారు 60 మంది విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేయడం జరిగింది. ఈ దాడుల్లో కోట్లాది రూపాయాల పన్నుల బకాయిలు, 2025-2026 ఆర్థిక సంవత్సరంలో రూ.17.19 కోట్ల పన్ను టార్గెట్లో సుమారు 9 కోట్ల వసూలు చేయకుండా వదిలివేయడం, 194 దుకాణాలకు 18 ఏళ్లుగా టెండర్లు లేకపోవడం, మున్సిపాలిటీకి చెందిన 4 ఏపిఇ ఆటోలు, ఒక ట్రాక్టర్ మాయం కావడం, వాహనాల రిపేర్లకు, ఏఈ పేరుతో చెల్లింపులు జరగడం, అధికారుల ఫోన్లలో అనుమానస్పద యూపిఐ లావాదేవిలు, లంచాలు వచ్చినట్లు ఆధారాలు దొరకడం, ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ల ఆమోదంలో తప్పుడు ఇంటి నంబర్ల కేటాయింపుతో జరుగగా, భూముల రిజిస్ట్రేషన్ల వెనుక పెద్ద ఎత్తున చేతులు మారినట్లు గుర్తించిన ఏలాంటి చర్యలు లేకపోవడంతో అధికారులు, సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నట్లు విమర్శలున్నాయి. ఇతర శాఖలపై ఒత్తిడి పెంచడంపై చూపుతున్న ఉత్సహాన్ని అధికారులు, తమ డిజిటల్ సేవలు, సౌకర్యాలపై దృష్టి కేంద్రీకరించి అక్రమాలను కట్టడి చేయాలని పలువురు పేర్కొంటున్నారు.

# దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

**మొదటి పేజీ తరువాయి....**కళాశాలలు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి విద్యాసంస్థ డ్రగ్స్ రహిత ప్రాంతంగా మారేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని సామాజిక సమస్యగా భావించి సమిష్టిగా ఎదుర్కోవాలని మంత్రి అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న నషా ముక్త్ భారత్ అభియాన్కు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. యువత తమ జీవిత లక్ష్యాలను సాధించేందుకు మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు. వ్యసనాలకు బానిస కాకుండా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతోందన్నారు. యువతలో చైతన్యం పెంపొందించడం ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని గణనీయంగా



తగ్గించవచ్చని తెలిపారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కలిసి యువతను సరైన దారిలో నడిపించాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలన్నారు. ప్రతి విద్యాసంస్థలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడి బాధ్యత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల వ్యక్తి మాత్రమే కాదు కుటుంబం, సమాజం కూడా తీవ్రంగా నష్టపోతుందన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. డ్రగ్స్కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చట్టవ్యతిరేకంగా డ్రగ్స్ విక్రయించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్యం, విద్య, ఉపాధి, కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటుందని వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. డ్రగ్స్ రహిత జిల్లా నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపుని చ్చారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లు, సందేశాలు ప్రదర్శించారు. విద్యార్థులు, యువత ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని డ్రగ్స్కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.అడిషనల్ ఎస్పీ చేతన్ నితిన్, మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగన భట్ల దినేష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు, బాల్య వివాహాలపై అవగాహన



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 10 :** మల్యాల మండలం కొండగట్టు లోని పెద్దమ్మల కాలనీలో శుక్రవారం జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కులు మరియు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన,బడి బయట ఉన్న పిల్లల గురించి అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి పడాల సురేష్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు విద్యపై ఆధారపడి ఉంటుందని, పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలలోనే ఉండాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు మంచి విద్య అందించడానికి కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.బాల్య వివాహాల నిరోధక చట్టం-2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలికకు, 21 సంవత్సరాల లోపు బాలుడికి వివాహం చేయడం నేరమని వివరించారు. ఇందుకు 2 సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తారని చెప్పారు. బాల్య వివాహాల వల్ల పిల్లల మానసిక, శారీరక ఎదుగుదల ఆగిపోతుందని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి ప్రభుత్వ పథకాలు వర్తించవని తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లల రక్షణ కోసం 24 గంటల ఉచిత సహాయ కేంద్రం 1098,పోలీసు100,అత్యవసర సహాయ వ్యవస్థ 112,మహిళల కోసం181 సేవలను అవసరమైనప్పుడు వినియోగించుకోవాలని సూచించారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రాజయ్య మాట్లాడుతూ పిల్లలను పాఠశాలకు పంపండి. వారి భవిష్యత్తును మేము తీర్చిదిద్దుతామన్నారు. తల్లిదండ్రుల ప్రవర్తన, భాష పిల్లలపై ప్రభావం చూపుతుందని గుర్తు చేశారు. మల్యాల హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి మాట్లాడుతూ పిల్లలతో భిక్షాటన చేయించడం, పనికి పంపడం వంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.చైల్డ్ సహాయ కేంద్ర జిల్లా సమన్వయకర్త కదారి శ్రావణ్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్చన,అంగన్వాడీ ఉపాధ్యాయులు మమత,పద్మ, సామాజిక కార్యకర్త గంగాధర్, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 10 :** గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అన్నారు.శుక్రవారం బుగ్గారం మండలం గంగాపూర్ గ్రామంలో భూ భారతి – రీ సర్వే గ్రామసభలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా మల్యాల మండలంలోని సర్వా పూర్ గ్రామంలో భూముల రీ-సర్వేకు సంబంధించిన అవగాహన సదస్సు (గ్రామసభ) నిర్వహించారు. భూమి రీ-సర్వే చేయుటలో చట్టం పరిధిలో ఉన్నా సర్వే అండ్ బౌండరీ యాక్ట్ ,1923 గురించి మరియు సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విధానాల గురించి ఈ గ్రామ సభలో గ్రామ రైతులకు మరియు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భూమి కొలతల ఏ. డి కిషన్ ప్రసాద్, తహసీల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి



**-డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. జైపాల్ రెడ్డి**

**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జూలై 10 :** సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా మెట్‌పల్లి సాయిరాం నగర్ కాలనీలో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాలు, ఇంటింటి జ్వర సర్వేను డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. ఎం. జైపాల్ రెడ్డి, ఎన్పిహెచ్‌సీపీవో డా. అర్చన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న జ్వర సర్వే తీరును, గృహాల ఆరోగ్య వివరాల నమోదును వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ?ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే పాటించి, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. జ్వరం వస్తే సొంత వైద్యం చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు. ?పీవో డా. అర్చన మాట్లాడుతూ ప్రతి జ్వర కేసును సకాలంలో గుర్తించి అనుమానిత రోగులకు వెంటనే పరీక్షలు చేయించాలని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.వొంటెల వాణి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 3వ వార్డులో విజయవంతంగా

# ఎస్ఐఆర్ దరఖాస్తుల ప్రక్రియ



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జూలై 10 :** మెట్ పల్లి పట్టణంలోని 3వ వార్డులో ఎస్ఐఆర్ దరఖాస్తుల నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి జువాడి నర్సింగ రావు ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ రైసొద్దీన్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.దరఖాస్తులు నింపడంలో వార్డు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన కాంగ్రెస్ పార్టీ 3వ వార్డు నాయకుడు బర్ల సూరితో పాటు ఆయన మిత్ర బృందం ప్రత్యేకంగా ఒక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల గంటల నుండి సాయంత్రం 6గంటలవరకు నిరంతరాయంగా శ్రమించి, సుమారు 300 మందికి పైగా ప్రజల దరఖాస్తులను వారు స్వయంగా పూర్తి చేశారు.తమ అమూల్యమైన సమయాన్ని ప్రజా సేవకే అంకితం చేస్తూ, బాధ్యతాయుతంగా హెల్ప్ డెస్క్ నిర్వహించి అండగా నిలిచిన బర్ల సూరిని ఆయన మిత్ర బృందానికి 3వ వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా సురేష్ రెడ్డి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జూలై 10 :** భాజపా కిసాన్ మోర్చా మెట్ పల్లి మండల నూతన అధ్యక్షులుగా ఆత్మకూర్ గ్రామానికి చెందిన కాటిపల్లి సురేష్ రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం భాజపా మండల అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరుగగా జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు చేతులు మీదగా నూతన అధ్యక్షులు సురేష్ రెడ్డి నియామకం పత్రం అందుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో కిసాన్ మోర్చా నియామకం చేసినందుకు రైతుల పక్షాన అహర్నిశల కృషి చేస్తానని, అలాగే నియామకానికి కృషి చేసిన భాజపా జిల్లా మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసు రాజేందర్, మారు జనార్దన్ రెడ్డి, శంకర్ తదితరులు ఉన్నారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జూలై 10 :** సాధారణ తనిఖీలో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం ధరూర్ క్యాంప్ లో గల ఈవీఎంలను భద్రపరిచిన గోదామును జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత,సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని,నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యవేక్షణలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

**-ఇబ్రహీంపట్నం విద్యుత్ శాఖ ఎఈ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (10) :** విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఎఈ సతీష్ శుక్రవారం అన్నారు. ఈసందర్భంగా ఎఈ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలం లోని ఎర్దండి 33 కెవి సబ్‌స్టేషన్ లో రెండవ శనివారం మరమ్మతుల దృశ్య ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయటం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఎఈ పేర్కొన్నారు.

# ప్రాణహిత జలాలను వినియోగించుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం

**-కేసీఆర్ పట్ల విషం నింపుకున్నందుకే రైతులకు అన్యాయం**

**-బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 10 :** కేసీఆర్ పట్ల ద్వేషంతో వ్యవహరిస్తున్నందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాణహిత జలాలను వినియోగించుకోలేక రైతులకు అన్యాయం చేస్తోందని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్‌లో జిల్లా పరిషత్ తొలి మాజీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణహిత జలాల వినియోగం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పుడు కేంద్రంలో, మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉండి కూడా ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోలేకపోయాయని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి లేఖ రాస్తూ ఒప్పందం లేకుండా 148 మీటర్లకు మించి అంగీకరించేది లేదని స్పష్టం చేశారని తెలిపారు. తుమ్మడి హెట్టి కోసం కూడా ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని గుర్తు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత స్వయంగా ముంబై వెళ్లి చర్చలు జరిపారని, మహారాష్ట్ర 148 మీటర్లకు మించి ఒప్పుకోవడం లేదని, ప్రత్యామ్నాయం చూసుకోవాలని కేంద్ర జల సంఘం ఛైర్మన్ కేసీఆర్‌కు లేఖ రాసి వివరించారని, అందుకే కేంద్ర జల వనరుల శాఖ అనుమతితోనే మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం విద్యుత్ ఆర్థిక సంస్థ సైతం అన్ని అనుమతులు పరిశీలించి రుణం ఇచ్చిందని అన్నారు. 2022లో 29 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహించినా భద్రాచలంలో ఎలాంటి సమస్య రాలేదని గుర్తు చేశారు. ప్రపంచ స్థాయి సంస్థ ఎల్ అండ్ టీ మేడిగడ్డనే కాకుండా హైదరాబాద్ మెట్రో నిర్మాణం కూడా చేపట్టిందని చెప్పారు.దెబ్బతిన్న స్తంభాలను మరమ్మతు చేసి ఉపయోగించుకోవాలని జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థ 2025 ఏప్రిల్‌లో నివేదిక ఇచ్చి ఏడాది గడిచినా ప్రభుత్వం మరమతులు చేపట్టలేదని మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణ వ్యయం 4700 కోట్లు మాత్రమేనని, కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యయంలో ఇది 5 శాతం మాత్రమేనని తెలిపారు. నిర్మాణ సంస్థ మరమతు చేసేందుకు సిద్ధంగా ఉన్నా ప్రభుత్వం పనులు చేపట్టడం లేదని ఆరోపించారు. ప్రాణహిత జలాల కోసం తుమ్మడి హెట్టి వద్ద బ్యారేజ్ నిర్మిస్తామని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో చెప్పి తట్టెడు మట్టి కూడా ఎత్తలేదని విమర్శించారు. కన్నెపల్లి పంపు నుంచి ఎగువకు 9 వేల మిలియన్ నీరు ఎత్తిపోయవచ్చని, అన్నారం నుంచి సుందిల్ల, అక్కడి నుంచి ఎల్లంపల్లికి తరలించే అవకాశం ఉందని చెప్పారు. వృధాగా పోతున్న నీటిని దిగువ నుంచి ఎగువకు రివర్స్ పంపింగ్ ద్వారా వరద కాల్వ ద్వారా ఎస్ఆర్ఎస్పీ నింపేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందించారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రేవంత్ రెడ్డి భద్రాచలానికి ప్రమాదం ఉందని ప్రచారం చేస్తున్నారని, కేవలం 9 వేల మిలియన్ ఘనపుటడుగులు మాత్రమే నిల్వ చేస్తూ 1 లక్ష క్యూసెక్కులు మాత్రమే ప్రవహిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి సానుకూలంగా ఉండాల్సి ఉండగా కేసీఆర్ పట్ల విషం నింపుకోవడంతో ఆ ప్రభావం తెలంగాణ రైతులకు శాపంగా మారిందని అన్నారు. ప్రభుత్వానికి అంకెలతో సహా కేటీఆర్, హరీష్ రావు నివేదించారని, రాష్ట్ర ప్రయోజనం కోసం ఇంజనీర్లు కూడా లేఖలు రాశారని చెప్పారు. ఇది రాజకీయ నివేదిక కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏడు రకాల విత్తనాలు వేయాలని సూచించినా ఇప్పుడు ఆరుతడి పంటల సాగుకు సమయం దాటిపోయిందని అన్నారు. రేవంత్ రెడ్డికి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి వ్యవసాయం గురించి తెలియదని, ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వతంత్రంగా వ్యవహరించాలని సూచించారు. భవిష్యత్తులో తాగు నీటికి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పరిస్థితులు చేయి దాటిపోకముందే ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ బిడ్డగా ఆలోచించి ఇంజనీర్లతో సమావేశం ఏర్పాటు చేసి, కన్నెపల్లి పరిశీలించి కరువును అధిగమించేందుకు కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, నాయకులు శీలం ప్రవీణ్ కుమార్, గాజుల రాజేందర్, కల్లెపల్లి దుర్గయ్య, ముకస్సర్ అలీ నేహాల్, ముంజాల రఘువీర్ గౌడ్, కౌన్సిలర్లు ప్రదీప్, హరీష్, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ఆధునిక విద్యా బోధనలు అలవర్చుకోవాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 10 :** ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ ఉపయోగించుకొని ఉపాధ్యాయులు ఉత్తమమైనటువంటి విద్యార్థులను ఉత్తమ ఫలితాలు దిశగా బోధన జరపాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. స్థానిక ఓల్డ్ హైస్కూల్ జగిత్యాలలో గత మూడు రోజులుగా నడుస్తున్న జిల్లాస్థాయి ఇంటిగ్రేటెడ్ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాల నుండి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పినందుకు ఉపాధ్యాయులను వారు అభినందించారు. మూసి వేయబడిన పాఠశాలలను పున ప్రారంభించినందుకు అభినందించారు. తరగతి గది బోధనతోపాటు ఐఐటి ఫౌండేషన్ పిల్లలను పెంపొందించేలా బోధనలు జరపాలని, దీనికి ఖాన్ అకాడమీ మరియు శిక్ష కో పైలట్ తెలంగాణ డాట్ కం వెబ్సైట్ ద్వారా పాఠ్యప్రణాలు రూపొందించడం విద్యార్థులకు ప్రశ్నాపత్రం మరియు అసైన్మెంట్ ఇస్తూ వారిని నిష్ణాతులుగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమీ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, రిసోర్స్ పర్సన్స్ పరమేశ్వర్ రాజ్ కుమార్, జగదీశ్వర్, లక్ష్మణ్, పిఆర్టియూ టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, వూటూరి హరీష్, తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి వీర్లమల వెంకట్ రమణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుని సన్మానించిన ఎమ్మెల్యే

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (10) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడిపెల్లి మురళి, ఉపాధ్యక్షులు మొగిలి దేవదాస్ ను శు క్రవారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శాలువలతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, గ్రామానికి ఉపయోగపడే పనులలో అభివృద్ధి కమిటీ ముందుండి పనులుజరిగేలా చూడాలని ఎమ్మెల్యే అభివృద్ధి కమిటీ సభ్యులకు సుచన చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్‌ను ఢీకొన్న బైక్.. వ్యక్తి దుర్మరణం

**చురకలు విలేకరి ఎండపల్లి జులై 10 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన ప్రాథమిక వివరాల ప్రకారం, బైక్ ట్రాక్టర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ఘటనలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం మడక గ్రామానికి చెందిన నూనె రాజు (42) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, ఇతర వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కౌన్సిలింగ్‌తో వృద్ధుల కేసులు పరిష్కారం



**చురకలు విలేకరి, జగిత్యాల,జూలై 10 :** జిల్లా లోని జగిత్యాల,మెట్‌పల్లి, కోరుట్ల డివిజన్ల మండలాలకు చెందిన వృద్ధ తల్లి దండ్రుల ఫిర్యాదులపై వారి కొడుకులు, కోడళ్లను  శుక్రవారం పిలిపించి తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేయడంతో వారు తమ తల్లి దండ్రులను పోషిస్తామని, బాగోగులు మా భాద్యతే అని ఒప్పంద పత్రాలు సమర్పించి వెంట తీసుకెళ్ళారు.తమకు భోజన సౌకర్యం కల్పించి, కేసులు పరిష్కారం చేసిన హరి అశోక్ కుమార్ కు ఆ వృద్ధ తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కౌన్సిలింగ్ లోసీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పి. సీ. హన్మంత్ రెడ్డి, ఎం. డి. యాకూబ్, గౌరి శెట్టి విశ్వనాథం, కరుణ, విజయ లక్ష్మి లు పాల్గొన్నారు.

# కెజిబిజీ గురుకులం తనిఖీ చేసిన తహాశీల్దార్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (10) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో శుక్రవారం తహసీల్దార్ వరప్రసాద్ కస్తురి బాగాంధీ గురుకుల బాలికల పాఠశాల ను అకస్మిక తనిఖీ చేశారు.పరిసరాలను పరిశీలించి విధ్యర్డులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.భోజనం యొక్క నాణ్యతను,గ్రోసరీనీ పరిశీలించి సానిటేషన్ తదితర అంశాలపై ఉపాధ్యాయులకు పలుసుచనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ అఫిసర్ రజిత పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఆలయాలలో చోరి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (10) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, ఇబ్రహింపట్నం రేణుక ఎల్లమ్మ, వెంకటేశ్వర స్వామి అలయాలలో దొంగతనం జరిగినట్లు ఇబ్రహింపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ తెలిపారు.అయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అలాయల లో దొంగలు తాళం పగలగొట్టి  బంగారు వెండి ఆభరణాలు,గల్ల పెట్టాలోని కొంత నగదు దొంగతనం చేసినట్లు ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన చెట్లపల్లి సత్యనారాయణ,గోదుర్ అలయకమిటీ చైర్మన్  ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి, సంఘటన స్థలాన్ని క్లూస్ టీం తో పరిశీలించినట్లు ఇబ్రహింపట్నం ఎస్ ఐ తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయడం కోసం సమయం పొడిగించండి

**-ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం ఇప్పటికీ 40% మాత్రమే పూర్తయింది**

**-బిఎల్వోలు ఎన్యుమరేషన్ ఫారాలను ఇంటింటికి తిరిగి అందజేసేట్లు చర్యలు తీసుకోండి**

**-ఎన్నికల సంఘాన్ని కోరిన ఎంఐఎం నేత గులాం అహ్మద్ హుస్సేన్**




**చురకలు ప్రతినిధి,కరీంనగర్, జూలై 10 :** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి కావడం కోసం మరో రెండు నెలల సమయాన్ని పొడిగించాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎన్నికల సంఘానికి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు,శుక్రవారం పట్టణంలోని ఎంఐఎంపార్టీ కార్యాలయం దారుస్సలాంలో హెల్ప్ డెస్క్ ద్వారా, ఎంఐఎం పార్టీ వాలంటీర్లు, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బిఎల్వోలు అందజేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఆన్లైన్లో, ఆఫ్ లైన్లో నింపే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. శుక్ర వారం ఎంఐఎం కార్యాలయానికి సెలవు రోజు అయినప్పటికీ పలు డివిజన్ల ప్రజలు ఎన్యుమరేషన్ ఫారాలను నింపే ప్రక్రియను కొనసాగించాలని తమ దృష్టికి తీసుకురాగా, ప్రజల విజ్ఞప్తి మేరకు శుక్రవారం రోజు సైతం ఎన్యూమరేషన్ ఫారాలను,ఎంఐఎం పార్టీ ద్వారా జిరాక్స్ కాపీలను ఉచితంగా అందజేసి ఆన్లైన్,ఆఫ్ లైన్ లో ఫారాలను నింపే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేసినట్లు పేర్కొన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్యుమరేషన్ ఫారాలను ఫిలప్ చేసేందుకు ఎంఐఎంపార్టీ కార్పొరేటర్లు, నాయకులు, వాలంటీర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. కరీంనగర్ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం ఇప్పటికి 40శాతం మాత్రమే పూర్తయిందని,పూర్తిస్థాయిలో ఎన్యుమరేషన్ ఫారాలను భర్తీ చేసే ప్రక్రియ ఆఫ్లైన్,ఆన్లైన్‌పూర్తి కావాలంటే మరో రెండు నెలల సమయం పడుతుందన్నారు. బిఎల్వోలు ఎన్యుమరేషన్ ఫారాలను ఇంటింటికి తిరిగి పూర్తిస్థాయిలో అందించలేక పోతున్నారని,ఇంటి అడ్రస్‌లు తెలియక, ఓటర్ ఐడిలో ఉన్న ఫోన్ నెంబర్లు పనిచేయక ఇబ్బందులకు గురవుతున్నారని,ఎన్నికల సంఘం ఇచ్చిన నెల సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తికావడం కష్టమని చెప్పారు. ఓవైపు ప్రజలు,మరోవైపు బిఎల్వోలు ఎస్ఐఆర్ ప్రక్రియపై అనేక సందేహాలు,నివృత్తి కాకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చాలాచోట్ల ఎన్యుమరేషన్ ఫారాలు నింపేందుకు సరైన గైడింగ్ చేసే వాళ్లు లేక తప్పుగా ఎన్యుమరేషన్ ఫారాలు నింపుతున్నారని,ఇదంతా సరిచేసి పూర్తి కావాలంటే ఖచ్చితంగా టైం పొడిగించాలని ఎన్నికల సంఘానికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. మహిళల కోసం శుక్రవారం ప్రత్యేకంగా నిర్వహించిన ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ కార్యక్రమంలో 60వ డివిజన్ కార్పొరేటర్ నసీం సుల్తాన ఇబ్రహీం,మాజీ కార్పొరేటర్ రాఫియ సుల్తాన,మాజీ కోఆప్షన్ సభ్యురాలు ముంతాజ్ బేగం బాబుజానీ, వాలంటీర్లు అబ్దుల్లాఖాన్,షేక్ రెహన్, యునూస్,అల్మాస్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు మరమ్మతులు చేపట్టాలి



**చురకలు విలేఖరి వీణవంక జూలై 10 :** వీణవంక మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి–చల్లూరు ప్రధాన రహదారి మరమ్మతులు చేపట్టాలి జిపి పాలకవర్గం ఆధ్వర్యంలో వినతిపత్రం జిల్లా పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ జనార్ధన్ కి వినతి పత్రం గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్,వార్డ్ మెంబర్ కర్రే నాని లు అందజేశారు. ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్యనిర్వాహక ఇంజనీర్ జనార్ధన్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీలో

# మంథని నాయకులకు పదవులు

**చురకలు ప్రతినిధి,మంథని,జూలై 10 :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు, మలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న పలువురు ఉద్యమకారులకు ఫోరం రాష్ట్ర కమిటీలో కీలకబాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ నియామకాల్లో భాగంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎక్కేటి అనంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వేల్పుల గట్టయ్య,మంథని నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్‌గా మంథని



సాయికుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా మంథని విద్యార్థి యువత కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, మంథని నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల మేరకు ఫోరం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఉద్యమ స్ఫూర్తిని యువతకు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు రామడుగు మారుతీ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, రొడ్డ లింగయ్య, ముస్కుల ప్రభాకర్ రెడ్డి, మాదాసి అనిల్ మరియు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి



**చురకలు ప్రతినిధి, మంథని, జూలై 10 :** కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ నెల 14న భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం తాడిచర్ల ఓపెన్ కాస్ట్, శాత్రాజపల్లి బొగ్గు గనిని సందర్శించనున్న నేపథ్యంలో ఆ పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ కోరారు. ఈ సందర్శన ద్వారా సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, గనుల విస్తరణ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, ప్రాంత అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చ జరుగుతుందని ఆయన తెలిపారు. కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డగా రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా బొగ్గు గనుల ప్రాంతాల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కొండపాక సత్య ప్రకాష్ అన్నారు. ఈ పర్యటన భూపాలపల్లి జిల్లాకు మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రివర్యులకు ఘన స్వాగతం పలకాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 10 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరిపారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిద రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కేకే మహేందర్ రెడ్డి పేరిట ఆలయ ప్రధాన పూజారి గుండె శర్మ ఆధ్వర్యంలో అర్చన చేశారు. అనంతరం పాత బస్టాండ్‌లో కేక్ కట్ చేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు నిస్వార్థంగా సిరిసిల్ల నియోజకవర్గంలో గత నాలుగు పర్యాయాలు ఓడిపోయినప్పటికీ నియోజకవర్గ ప్రజలను మాత్రం విడిచిపెట్టకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య వైస్ చైర్మన్ గుండాటి రామ్



రెడ్డి సర్పంచులు కల్లూరు బాపురెడ్డి మేడిపల్లి జ్యోతి దేవానందం మామిండ్ల కిషన్ నెత్తెట్ల లక్ష్మయ్య. మాదాసు స్రవంతి బాబు మూడవత్ సరోజన డైరెక్టర్లు గంట చిన్నలక్ష్మిశ్రీనివాస్ యాదవ్. గుల్లపల్లి లక్ష్మారెడ్డి. శెట్టిపల్లి బాలయ్య. తిరుపతి రెడ్డి నాయకులు బండారి బాల్ రెడ్డిజజ్జరి దేవేందర్ మధుసూదన్ రెడ్డి సద్ది లక్ష్మారెడ్డి షేక్‌గౌస్ మల్లారెడ్డి తేజ శ్రీనివాస్‌బాబు భాస్కర్ దండు శ్రీనివాస్ గుర్రాల రాజిరెడ్డి వెంకటేష్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో జిల్లా అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన ఆరెల్లి మల్లేష్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 10 :** టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్‌కు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ శుభాకాంక్షలు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందంలు పాల్గొని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్‌కు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బొంకూరి శంకర్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొంకూరి నరేందర్, కుక్క అశోక్ పాల్గొన్నారు.

# 'కొండా'ను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

**-వరంగల్ 25వ డివిజన్‌లో మొదలైన పొలిటికల్ జోష్**
**-సీనియర్ నేత ఆశీస్సులతో ముందుకు సాగుతున్న శ్రేణులు**
**-25వ డివిజన్‌లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా జన్ను శ్యామ్ బృందం ముందడుగు**



**చురకలు ప్రతినిధి, వరంగల్ జూలై 10 :** వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో రాజకీయ సందడి నెలకొంది.వరంగల్ 25వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు జన్ను శ్యామ్ ఆధ్వర్యంలో పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా కొండ మురళీధర్ రావుకు నాయకులు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ భేటీలో 25వ డివిజన్ పరిధిలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రజల్లోకి పార్టీ కార్యక్రమాలను ఏ విధంగా తీసుకెళ్లాలనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సీనియర్ నాయకుల అనుభవం, దిశానిర్దేశంతో డివిజన్ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్,కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు సందెల లాజర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని స్పష్టం చేశారు. పెద్దల ఆశీస్సులు, మార్గదర్శకత్వంలో డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని,ప్రతి కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కలయిక స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.

# నీటిని వృధా చేయొద్దు : హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్

**-సిబ్బందితో ప్రతిజ్ఞ**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 10 :** వర్షాభావ పరిస్థితుల, ఎల్నినో కారణంగా నీటి ఎద్దడి నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ బి కిషన్ తెలిపారు. శుక్రవారం ఆయన మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో కార్యాలయ ఆవరణలో నీటి పొదుపుపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ) ఆదేశాల మేరకు ఈ ప్రతిజ్ఞ చేయించామని తెలిపారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు.ఎల్ఎండిలోనూ నీళ్లు లేవని,మరోవైపు భూగర్భ జలాలు కూడా అడుగంటి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు త్రాగునీటిని, రోజువారి పనులకు ఉపయోగించే నీటిని వృధా చేయవద్దని కోరారు. ఎక్కడ నల్లాల లీకేజీ ఉన్న తమకు సమాచారం అందించాలని వెంటనే నీటి వృధాను అరికడతామని తెలిపారు. వాహనాలను శుభ్రం చేసేందుకు, ఇతర వృధా పనులకు నల్ల నీటిని ఎట్టి పరిస్థితులలోనూ వినియోగించవద్దని కోరారు. అవసరమున్న మేరకు మాత్రమే నీటిని వాడుకోవాలని అన్నారు. ఇకపై మునిసిపల్ సిబ్బంది కూడా అన్ని వీధుల్లో నీటి వృధాపై పర్యవేక్షణ ప్రతిరోజు చేస్తారని వివరించారు.ఇంటి,నల్లా పన్నులు సకాలంలో చెల్లించాలని కమిషనర్ కిషన్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీకాంత్, సిబ్బంది సాయి, డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు పాల్గొనలేదు.

# హుజురాబాద్‌లో నేరాలు తగ్గుముఖం

**-హుజురాబాద్ సిఐ కరుణాకర్**




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 10 :** హుజురాబాద్ పోలీసు సర్కిల్ పరిధిలో గతంతో పోలిస్తే నేరాలు తగ్గుముఖం పట్టాయని స్థానిక పోలీసు ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన చురకలు ప్రతినిధితో మాట్లాడారు. కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆధ్వర్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయడంతో పాటు సామాజిక సమస్యలపై కూడా దృష్టి పెట్టామని తెలిపారు. ప్రతి వాడలో, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు పై ప్రజలను చైతన్యం చేస్తున్నామని తెలిపారు. ఒక్కో సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానమని గుర్తు చేశారు. హుజురాబాద్ లో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని నియమించామని తెలిపారు. కుటుంబ తగాదాల్లో ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ నిర్వహించి పరిష్కరించే రాజీ కుదుర్చే ప్రయత్నం చేస్తున్నామని, ఇలాంటి వివాదాలు తీవ్ర రూపం దాల్చి క్రిమినల్ కేసులుగా రూపాంతరం చెందకుండా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. సివిల్ వివాదాలను తమ శాఖ పట్టించుకోదని కానీ, కొన్ని తీవ్రమైన కేసుల్లో కోర్టుకు వెళ్లాలని, ఎలాంటి గొడవలు పెట్టుకోవద్దని కౌన్సిలింగ్ ఇస్తున్నట్టు తెలిపారు. ఇటీవల ఏసీపి వాసంశెట్టి మాధవి నేతృత్వంలో కళాశాలలు పాఠశాలను విద్యాసంస్థల సమీపంలో మద్యపానం ధూమపానం డ్రగ్స్ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని, సిబ్బందితో నిఘా పెంచామని తెలిపారు. స్థానికంగా కళాశాలలు, విద్యాసంస్థల విద్యార్థులు అలాగే యువతపై దృష్టి పెట్టామని, డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువత విద్యార్థులు బానిసలు కావద్దని అన్నారు. ఆయా విద్యాసంస్థల్లో ఇప్పటికే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. యువత ద్విచక్ర వాహనాలపై మితిమీరిన వేగంతో వెళు_న్నారని, తద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై ఇప్పటికే కళాశాలల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు సెమినార్లు నిర్వహించామని సిఐ కరుణాకర్ తెలిపారు. ఇటీవల సైబర్ నేరాల సంఖ్య పెరిగిందని, కొన్ని కేసుల్లో అమాయకులు డబ్బులు కోల్పోతున్నారని దీనిపై కూడా చైతన్యం చేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గుర్తుతెలియని కాల్స్ ఎత్తవద్దని, వాట్సాప్ మెసేజ్ లకు స్పందించవద్దని ఆయన కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే సైబర్ నేరాలు తగ్గుతాయి అన్నారు. కరీంనగర్ సిపి గౌస్ ఆలం, ఏసిపి వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో చాలామందికి లైసెన్సులు లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి స్థానిక ఎం వి ఐ సహకారంతో లైసెన్సులు ఇప్పించినట్లు తెలిపారు. ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను నడపవద్దని, ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ తప్పకుండా ఉండాలని కోరారు. డ్రంకెన్ డ్రైవ్ నివారణకు నాకాబంది చేస్తున్నామని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా పోలీసులు భాగస్వామ్యులవుతున్నారని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని, ఇందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని సీఐ కరుణాకర్ వివరించారు.

## చీటీ సోదరులను పరామర్శించిన మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 10 :** ఎల్లారెడ్డిపేట మండలం మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు ఆయన సోదరులు చీటి రామారావులను బి ఆర్ ఎస్‌పార్టీనాయకురాలుమాజీ జెడ్పిచైర్‌పర్సన్ తూల ఉమా శుక్రవారం పరామర్శించారు.లక్ష్మణరావు తల్లి అనారోగ్యంతో ఇటీవల మరణించారు.ఈ విషయం తెలుసుకున్న ఆమె బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య తో కలిసి వచ్చి పరమర్శించారు.

## నిర్మల్‌లో కెబి హోమియో కేర్ క్లినిక్ ప్రారంభం



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 09 :** ఈ రోజు నిర్మల్ పట్టణంలో నూతనంగా ప్రారంభమైన కెబి హోమియో కేర్ క్లినిక్‌ను నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లినిక్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు నాణ్యమైన హోమియో వైద్య సేవలు అందించి ఆరోగ్య పరిరక్షణలో విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు. క్లినిక్ విజయవంతంగా కొనసాగి మరెందరికో ఉపయోగపడాలని మనస్ఫూర్తిగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్పీ రాజు, గోపు గోపి, పెండం శ్రీనివాస్, చైర్మన్ ధర్మాజీ రాజేందర్, నాలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జులై 10 :** పిత్రు వియోగానికి గురైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మామిడి అనిల్ కుమార్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి, అంకిత్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ ను ఓదారుస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అనంతరం ప్రకాశం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల్లోనూ ఆమె పాల్గొని అంతిమవీడ్కోలు ఫలికారు.ఈ అంతిమయాత్రలో తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బండారి రమేష్ తో పాటు మండల, జిల్లా నాయకులు, సింగల్ విండో చైర్మన్లు, ఈగ మండలాలకు చెందిన సర్పంచులు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) జన్మదిన వేడుకలు

**-సేవా కార్యక్రమాలతో ప్రత్యేక ఆకర్షణ**



**చురకలు ప్రతినిధి హైదరాబాద్, జూలై, 10 :** తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ (టియన్జిఓఎస్) యూనియన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి, డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాల నడుమ ఘనంగా నిర్వహించబడ్డాయి.జిల్లా అధ్యక్షులు ఎస్. విక్రమ్ కుమార్, జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఖలీద్ అహ్మద్, బి. శంకర్, కార్యవర్గ సభ్యులు జె. బలరాజ్, వైదిక శాస్త్ర, ఏ.వి. శ్రీధర్, ముఖీమ్ ఖురేషీతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.ఉదయం ఖైరతాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఈఎస్ఐ హాస్పిటల్ నాచారం, గాంధీ ఆసుపత్రి, నీలోఫర్ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం యూసుఫైన్ బాబా దర్గా, ఎం.ఎన్.జె క్యాన్సర్ హాస్పిటల్‌లోని కనకదుర్గ మాత ఆలయం, నాంపల్లి బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అలాగే ఆలయాల వద్ద భక్తులకు, డాక్టర్ ముజీబ్ హుసేని నివాస ప్రాంతమైన జహీరా నగర్ ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.మధ్యాహ్నం టీఎన్జీఓల హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేక్ కటింగ్ కార్యక్రమంలో టీఎన్జీఓల కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సంఘం ప్రతినిధులు కొండల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శైలజ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యశ్వంత్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొని డాక్టర్ ముజీబ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సాయంత్రం డాన్ బాస్కో అనాథాశ్రమంలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వారికి బహుమతులు అందజేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్ అలీ ఉస్మానీ, రామకృష్ణ రెడ్డి, మొహమ్మద్ వహీద్, మొహమ్మద్ ముస్తఫా, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజ సేవకు అంకితభావంతో నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

**-చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి వీణవంక జూలై 10 :** వీణవంక మండలం చల్లూరు గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెళ్ళగా స్థానికులు చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు సకాలంలో వైద్య సేవలు అందడం లేదని, సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఆసుపత్రిలో మొత్తం 12 మంది సిబ్బంది మంజూరై ఉండగా, వారిలో 6 మంది డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం ఒక్క వైద్యుడితోనే ఆసుపత్రి నిర్వహణ కొనసాగుతోందని గుర్తించారు. దీంతో ప్రజలకు అవసరమైన స్థాయిలో వైద్య సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా వైద్యాధికారి తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే డిప్యూటేషన్‌పై వెళ్లిన సిబ్బందిని వెంటనే తిరిగి విధుల్లోకి రప్పించి, ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారు మాట్లాడుతూ గతంలో చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించి, ప్రసవాల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచి మూడు సార్లు అవార్డులు సాధించిందని గుర్తు చేశారు. అలాంటి ఆసుపత్రి నేడు నిర్లక్ష్యానికి గురికావడం బాధాకరమని, ప్రస్తుతం అందుతున్న సేవలపై గ్రామస్తుల నుంచి అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.వారం రోజుల్లో మరోసారి ఆకస్మికంగా ఆసుపత్రిని సందర్శిస్తానని, అప్పటిలోపు ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది హాజరు, పరిశుభ్రత, రోగులకు అందించే వైద్య సేవల్లో స్పష్టమైన మెరుగుదల కనిపించాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రులకు ఎక్కువగా పేద, నిరుపేద కుటుంబాల ప్రజలే వస్తారని, వారికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి వైద్య సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యంతో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, విధుల్లో అలసత్వం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు సూచించినట్లు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలకిషన్ రావు, మాజీ ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి, చల్లూరు సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమఫలాలు

**- సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ కార్యక్రమం**

**- మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు, మాజీ జడ్పిటిసి జంగిలి సునీత దేవి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (10) :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఉమ్మడి కరీంనగర్ జిల్లామహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, ఇబ్రహీంపట్నం మాజీ జడ్పిటిసి జంగిలి సునీత దేవి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బగ్రామంలో తేలు నడిపి నర్సయ్య ఇటీవల ఆరోగ్యానికి గురై,ఆర్థిక శక్తికి మించి ఖర్చు కాగ గ్రామస్తులు మాజీ జడ్పిటిసి జంగిలి సునీత దేవి దృష్టికి తీసుకువెళ్లగా ప్రత్యేక చొరవ తీసుకుని రుపాయలు 60వేల చెక్కు మంజూరు చేయించి లబ్ధిదారునికీ అందచేశారు.జంగిలి సునీత దేవి మాట్లాడుతూ అన్ని వర్గల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను సాధ్యం అయినా రీతిలో పరిష్కారానికి కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జంగిలి సునీత దేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా రాజేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశెట్టి జీవన్,జాన శంకర్,తేలు రమేష్ గ్రామస్థులు పుప్పాల మహేష్,బైన మహేష్,బైన మల్లేశ్ పాల్గొన్నారు.

## రైతులకు విద్యుత్ శాఖ అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలి





**చురకలు విలేఖరి వీణవంక జూలై 10 :** వీణవంక మండల పరిధిలోని మల్లన్న పల్లి, ఘన్ముక్ల గ్రామాల రైతుల వ్యవసాయ భూముల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఈనెల ఆరో తేదీన కాలిపోవడం జరిగింది. ఐదు రోజుల నుంచి రైతుల చెందిన 100 ఎకరాల పంటలు,నారుమడి ఎండిపోయాయి. విద్యుత్ అధికారు వచ్చిన అధికారులు కొత్త ట్రాన్స్ఫార్మర్ బిగించారు. మళ్ళీ తెల్లవారు జామున వెళ్లి రైతులు మోటార్లు వేయడంతో విద్యుత్ సరఫరా లేకపోవడంతో రైతులు అధికారులకు సమాచారం ఇచ్చారు. మళ్లీ శుక్రవారం రోజున కొత్త ట్రాన్స్ఫార్మర్ తీసుకోవడం జరిగింది. విద్యుత్ అధికారుల వైఫల్యంతోనే ఈ సమస్య తలెత్తుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సమస్యను శాశ్వత పరిష్కారం చూపాలని మల్లన్న పల్లి, ఘన్ముక్ల చెందిన రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మండల గట్టయ్య,సంఘం సంపత్, శ్రీనివాస్, బుజ్జయ్య, కాయిత సంపత్,కనవేన శ్రీనివాస్, గొర్ల గట్టయ్య, ఉపేందర్ రెడ్డి, చదువు శ్రీనివాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయం తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 10 :** హుజురాబాద్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణం లో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు, వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, తాగునీటి సరఫరా, మురుగు కాలువల నిర్వహణ, చెత్త సేకరణ, ప్రధాన చౌరస్తాల పరిశుభ్రత తదితర అంశాలపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల నుంచి నిరంతరం ఫిర్యాదులు వస్తున్నప్పటికీ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని చేపట్టాల్సిన పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని, దీనివల్ల ప్రజలు అనవసర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగాలని, మురుగు కాలువలను వెంటనే శుభ్రం చేయాలని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేకచర్యలు తీసుకోవాలని, చెత్త సేకరణను ప్రతిరోజూ సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన చౌరస్తాలు, రహదారులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అధికారులు ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలని, నిర్లక్ష్యం లేదా అలసత్వం తగదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. "ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారులను ఎంతమాత్రం ఉపేక్షించేది లేదు.ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు"అని హెచ్చరించారు.హుజురాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా,సమస్యల రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రతి సమస్యపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తానని ఆయన తెలిపారు.

# సర్‌లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 10 :** భారత ఎన్నికల సంఘం ఓటర్ జాబితాలో సవరణ కోసం తీసుకువచ్చిన సర్ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్మపురి మున్సిపల్ పరిధి లోని ఐదవ వార్డులో సర్ ప్రక్రియను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఓటరు జాబితాలో సవరణ కోసం తీసుకువచ్చిన ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఓటు హక్కును పొందాలన్నారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును అందించారని మంత్రి అడ్లూరి అన్నారు. ఓటుహక్కు ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. రాష్ట్రం లో ఓటరు నమోదు కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు. ఓటరు నమోదు కార్యక్రమం ఎలా జరుగు తుందో తెలుసుకోవడానికి తాను క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు మంత్రి తెలిపారు. ఓటర్లు ప్రతి ఒక్కరు అధికారులకు పూర్తిస్థాయి సమాచారం ఇవ్వాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ఎన్నికల సంఘం తో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఓటరు నమోదులో భాగస్వాములు అవుతున్న అధికారులను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. ఓటరు నమోదుకు కావలసిన వివరాలను అందించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ప్రతి ఒక్కరు పూర్తిస్థాయి సమాచారాన్ని అందించి సర్ లో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి వెంట ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మితో పాటు అధికారులు మున్సి పల్ కౌన్సిలర్లు నాయకులు ఉన్నారు.

# అడ్డుకట్ట నిర్మిస్తే రైతులతో బైఠాయిస్తా

**- గోదావరిలో సైడ్ వాల్ తో జగిత్యాల జిల్లా రైతులకు అన్యాయం**

**- వేములకుర్తి గంగనాల వద్ద లో మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండల రైతులు,అధికారులతో సమీక్ష**

**- సదర్ మార్ట్,చెక్కల గండి ఆయకట్ట పరిశీలనలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (10) :** గోదవరి నది పైన సెడ్ వాల్ నిర్మణం చెసి నీరు రాకుండా అడ్డుకట్ట వేస్తె రైతులతో కలిసి బైఠాయిస్తానని జగిత్యాల జిల్లా కోరుట్ల నియెజికవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామం లోని గోదవరి నది పైన ఉన్న గంగనాల అయాకట్టుకు క్రింద మెదటి గల్మ ప్రాతం లో చెక్కల గండీ క్రింద సెడ్ వాల్ నిర్మాణం చెసెందుకు యత్నం చెసిన ప్రాతం ను శుక్రవారం నిర్మల్, జగిత్యాల జిల్లా ల నిటిపారుదల శాఖ అదికారులు,రైతులతో కలిసి పరిశీలించారు. గంగనాల అయకట్టు, చెక్కల గండిని పరిశీలించి అదికారుల తో సమిక్ష నిర్వహించారు. ఈసందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగునీటి కోసం గోదావరి నదిపై వాల్ ఏర్పాటు చేస్తే సహించేది లేదని అయకట్టు క్రింద ఉన్న వేములకుర్తి, యామపుర్, ఫకిర్ కోండాపుర్,మల్లపుర్ మండలం నడికుట,మెగిలిపెట్, ఓబులాపుర్, సంఘెం శ్రీరాంపుర్, దామరాస్ పెల్లి, వాల్గొండ గ్రామలకు చెందిన రైతులుగంగనాల కు వచ్చె నీటీ పాయలో అడ్డుకట్ట నిర్మాణం అపాలని ఎమ్మెల్యే పెర్కొన్నారు.

**అదికారులను నిలదిసిన ఎమ్మెల్యే....**

నిర్మల్ జిల్లా పోన్ కల్ జగిత్యాల జిల్లా ములరాంపుర్ గ్రాణల మధ్య నిర్మాణం చేసిన సదరు మాటు బ్యారేజ్ రెండు జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తు ఉపయోగపడాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో 1959 లో నిర్మాణం చేసిన గంగనాల అయకట్టు రైతులకు అడ్డు గోడ (సైడ్ వాల్) నిర్మాణంతో నీరు రాక ఈ ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అడ్డుగోడ నిర్మాణం జరిగితే 6 వేల ఎకరాలకు నీరు అందదని బ్యారేజీ అదికారులు డిఈఈ అనిల్ ను ఎమ్మెల్యే నిలదీశారు. సైడ్ వాల్ నిర్మాణం ఆపాలన్నారు.

**గతం లోనే ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి దృష్టి కీ..**

గంగనాల అయకట్టు మాటు కాలువ అభివృద్ధి చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి దృష్టి కి తెచ్చినట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పెర్కొన్నారు. సదర్ మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవం లో అయనకు మ్యాపు ద్వారా ఈ ప్రాతం లోని అందె సాగునీరుపట్ల, నాటకాలు అభివృద్ధి పట్ల వివరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సదరు మాట్ బ్యారేజ్ క్రింద జగిత్యాల కు నిరు వచ్చే గోదవరి నది గంగనాల అయకట్టు ప్రాంతంలో సెడ్ వాలు నిర్మాణ చేయ్యద్దని గంగనాల ఆయకట్టు కింద 6 వేల ఎకరాలు నిరందక బీడు వారే పరిస్థితి నెలకొంటుందని మరో మరో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానన్నారు.

**1959లో గంగనాల ప్రాజెక్టు....**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గోదావరి నదిపై అప్పటి మంత్రి జువాడి నర్సింగరావు ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి, యామాపూర్, పకిర్ కొండాపూర్ మల్లాపూర్ మండలంలోని నడికుట, మొగిలిపేట్ ,ఓబులాపూర్ ,దామరాసుపల్లి సంఘం శ్రీరాంపూర్, వాలోగొండ 9 గ్రామాలు 4వేల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేయించి ఖరీఫ్, రబీ రెండు పంటలు ఆయకట్టు కింద నీరందుతోంది.

**సదర్ మార్ట్ బ్యారేజ్ పరిశిలన....**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మల్ – జగిత్యాల లలోని జిల్లాల రైతులకు సాగునీరు అందించాలని లక్ష్యంతో పోన్ కల్ –మూలరాంపూర్ గ్రామాల మధ్య ఉన్న గోదావరి నదిపై 55 గేట్లతో సదర్ మార్ట్ బ్యారేజ్ నిర్మాణం పూర్తి చేసింది. జగిత్యాల జిల్లాలో గంగనాల అయకట్టు వచ్చె నిటీ పాయను అదికారులు, రైతులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పరిశీలించారు. ఈకార్యక్రమం లో మండల ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# ఎస్ఐఆర్ ప్రక్రియపై హెల్ప్‌డెస్క్ ఏర్పాటు



**-పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై, 10 :** కోరుట్ల పట్టణంలోని 13వ వార్డులో డాక్టర్ రాంచంద్రర్ నివాసం సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రంలో 143, 145వ బూత్‌ల పరిధిలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ 100 శాతం పూర్తయ్యేలా బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఎల్ఓలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి అర్హులైన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా కృషి చేయాలని ఎవరి ఓటు కూడా అన్యాయంగా తొలగించ బడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఫారాలు నింపడంలో లేదా ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఇబ్బందులు ఉన్నా బూత్ స్థాయి కాంగ్రెస్ నాయకులను సంప్రదిస్తే అవసరమైన సహాయం అందిస్తారని తిరుమల గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్,143వ బూత్ బీఎల్ఓ ఒలెపు రాజేష్,145వ బూత్ బీఎల్ఓ కొంద్ర నరహరి,వార్డు అధికారి,అంగన్‌వాడీ ఆర్‌పీ,ఆశా కార్యకర్తలు, స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి



**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, జూలై 10 :** వేములవాడ మండలం అనుపురం సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వేములవాడ లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను అదనపు కలెక్టర్ పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితులను, వారికి అందిస్తున్న చికిత్స గురించి అదనపు కలెక్టర్ సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యంతో పాటు మందులు, భోజనం క్రమం తప్పకుండా అందించాలని, వారి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు, సిబ్బందిని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిలా వైద్యాధికారి ఏంజెలినా అల్ఫ్రెడ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు ప్రవీణ్, తహసీల్దార్ జయంత్,వైద్యులు,తదితరులు ఉన్నారు.